బీఆర్ఎస్ 'జాతర'కు వెళ్దాం పదండి

అశ్వారావుపేట: వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని, ప్రజలను తరలించాలని పార్టీ నాయకులు జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, చిట్టూరి ఫణీంద్ర, సంకా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ, తాడేపల్లి రవి పిలుపునిచ్చారు. ఎల్కతుర్తి సభ వాల్ పోస్టర్‌ను బుధవారం అశ్వారావుపేటలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ నిర్మాణం కేసీఆర్‌తోనే సాధ్యమని అన్నారు. నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, నారం రాజశేఖర్, తగరం హరి తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతానికి పార్టీ నాయకులు మండలంలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వాల్ పోస్టర్లు అంటించారు, కరపత్రాల పంచారు.

మణుగూరు టౌన్, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ సభను జయప్రదం చేయాలని కోరుతూ మణుగూరు మండలం సాంబాయిగూడెం పంచాయతీలో పార్టీ అధ్యక్షుడు షేక్ మురుషిద్దీన్ ప్రచారం నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. నాయకులు అన్నమనేని రాజేశ్వరరావు, చిడం నాగేశ్వరరావు, ఖాయం తిరుపతమ్మ, షేక్ పెంటర్‌మియా, జక్కుల రమణ, పాషా, మేస్త్రీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో కేసీఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ/లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23: తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వివాహ వార్షికోత్సవ వేడుకలను కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాల్వంచలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వనమా వెంకటేశ్వరరావు కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులంతా కలిసి కేసీఆర్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, వనమా ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి మండలంలోనూ పార్టీ నాయకులంతా కలిసి కేసీఆర్ వివాహ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తరువాత, లక్ష్మీదేవిపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పార్టీ నాయకుడు రాఘవేందర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 27న రజతోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిపోదామని అన్నారు. నాయకులు అన్వర్‌పాషా, తాడూరి రజాక్, ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, మునీర్, రాజవరపు మురళి, భద్రు, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడులను ఖండిస్తూ కొవొత్తుల ర్యాలీ

రామవరం, ఏప్రిల్ 23: జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిని భద్రాద్రి జిల్లా ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ రూపాల్లో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొత్తగూడెం 10వ వార్డు మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. తరువాత, రుద్రంపూర్ మసీద్ ఏ క్యూబాలో బుధవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం జరిగిన సమావేశంలో ముస్లిం మత పెద్దలు మాట్లాడారు. ఉగ్రవాదం, మతోన్మాదంతో చెలరేగా అరాచక శక్తులను అంతం చేద్దామని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరిగే అనర్థాలను నిర్మూలిద్దామని అన్నారు. ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కోరారు.

'భూభారతి'తో సమస్యలకు పరిష్కారం

దుమ్ముగూడెం/చర్ల, ఏప్రిల్ 23: భూభారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామంలో, చర్లలో బుధవారం 'భూ భారతి'పై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తెల్లం సీతమ్మ, తహసీల్దార్లు మామిడి అశోక్‌కుమార్, మొగిలి శ్రీనివాసరావు, దుమ్ముగూడెం ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, ఏప్రిల్ 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం బేడా మండపంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు నిత్య కల్యాణాన్ని అర్చకులు బుధవారం నిర్వహించారు. కల్యాణ జంటలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

పట్టుదలతో చదవాలి.. లక్ష్యాలను సాధించాలి

బూర్గంపహాడ్, ఏప్రిల్ 23: విద్యార్థులు పట్టుదలతో చదవాలని, లక్ష్యాలను సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి కోరారు. మండలంలోని అంజనాపురం ఎంపీపీఎస్‌ను బుధవారం సందర్శించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ప్రోగ్రామ్‌లో భాగంగా ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, ప్రోగ్రెస్ కార్డులు అందించారు. వేసవి సెలవుల్లో నోట్ బుక్స్ రాయాలన్నారు. ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం కిషన్, ఉపాధ్యాయులు బాబూరావు, శంకర్, సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

పినపాక, ఏప్రిల్ 23: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్‌పీ చైతన్య బుధవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గా భవాని, డాక్టర్ వేణు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పోయినవి

ఉమ్మనేని గోపాల్ S/o. ముత్తయ్య, R/o. H.No.1-9-35/4/13/4, బొక్కలగడ్డ, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం జిల్లా అను నాకు చెందిన ORIGINAL REGISTERED DOCUMENT (NO.6163/2018, BOOK NO.1, DATE:01.06.2018) అకాల వరద (మున్నేరు ఫ్లడ్) విపత్తు వలన నా ఇల్లు నీటిలో మునిగి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ పోయినది.

Cell :955021808, 630810276

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాట్లాడుతున్న హరిత

అమ్మలారా.. అయ్యలారా.. మా పిల్లలు జాగ్రత్త..!

అశ్వారావుపేట రూరల్/అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 23: ''మా (బడి) పిల్లలకు రేపటి నుంచి వేసవి సెలవులు. మళ్లీ బడి తెరిచేంత వరకు వారు ఇళ్ల వద్దనే ఉంటారు. కాబట్టి, వారిపై ఓ కన్నేసి ఉంచండి. బయటకు వెళ్తున్నట్లయితే ఎక్కడెక్కడికి వెళ్తున్నారో.. ఏమేం చేస్తున్నారో.. కనిపెట్టండి. ఇంట్లోనే ఉన్నట్లయితే సెల్ ఫోన్ అదే పనిగా చూడనీయకండి. వారి బాగోగులు, భవిత మీద మీకెంత బాధ్యత ఉంటుందో.. మాకు కూడా అంతే ఉంటుంది. ఎందుకంటే.. వారు మీ పిల్లలే కాదు, మా (బడి) పిల్లలు కూడా..!'' అని, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక, వినాయకపురం, నారాయణపురం, తిరుమలకుంట, మామిళ్లవారి గూడెం తదితర ప్రభుత్వ పాఠశాలల్లో; అశ్వారావుపేటలోని జిల్లాపరిషత్ బాలుర హైస్కూల్ సహా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుత విద్యాసంవత్సరం చివరి రోజైన బుధవారం నిర్వహించిన ఈ సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు మాట్లాడుతూ. వేసవి సెలవుల్లో విద్యార్థులపట్ల తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ''నీటిలోకి దిగాలని, ఈత కొట్టాలని పిల్లలకు సరదాగా ఉండొచ్చు. ఈ సరదా.. ఒక్కోసారి ప్రాణాపాయాన్ని తెచ్చిపెడుతుంది. అందుకే చెరువులు,. వాగులు, వ్యవసాయ బావుల వైపు పిల్లలు వెళ్లకుండా చూడండి. సెల్ ఫోన్ ఎక్కువగా చూడకుండా నియంత్రించాలి. సెల్ ఫోన్ ఎక్కువగా చూస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఫోన్‌లోని కొన్ని రకాల గేమ్స్/అంశాలు కూడా పిల్లలపై చెడు ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. అందుకే, వారిపై ఓ కన్నేసి ఉంచండి. వారు మీ పిల్లలు మాత్రమే కాదు, మా (బడి) పిల్లలు కూడా..!'' అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో చదివిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. పిల్లలు రోజూ బడికి వెళ్తున్నదీ లేనిదీ, ఎలా చదువుతున్నదీ ఉపాధ్యాయుల నుంచి తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు. ఇళ్ల వద్ద హోంవర్క్ చేసేలా, చదివేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని అన్నారు. టీవీ/సెల్ ఫోన్ చూడడం తగ్గిస్తే మంచిదని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులు పద్మావతి, విజయలక్ష్మి, రామినేని రాంప్రసాద్, తలపాటి శ్రీను, రాజేశ్వరి, నాగేశ్వరావు, బాలకృష్ణ, రమాదేవి, లక్ష్మి, శిరీష, నాగలక్ష్మి, హరిత తదితరులు పాల్గొన్నారు.

సార్.. సైకిళ్లకు పంచర్లవుతున్నాయ్..!

కలెక్టర్‌తో చెప్పిన బాలికలు

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

దుమ్ముగూడెం, ఏప్రిల్ 23: ''సార్.. మా సైకిళ్లకు పంచర్లు అవుతున్నాయ్..'' అని, కలెక్టర్‌కు ఆ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు 'ఫిర్యాదు' చేశారు..! కలెక్టర్ స్పందిస్తూ.. ''మీకు పంచర్ కిట్లు అందిస్తాం..'' అని జవాబిచ్చారు..!! మండలంలోని నర్సాపురంలోగల సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. 2023లో ఈ పాఠశాల బాలికలకు ప్రభుత్వం సైకిళ్లు పంపిణీ చేసింది. వాటి ప్రయోజనాలను విద్యార్థినుల నుంచి కలెక్టర్ ఆరా తీశారు. తాము రోజూ సైకిళ్లపైనే పాఠశాలకు వచ్చి వెళ్తున్నట్లు చెప్పారు. ''ఒక్కోసారి మార్గమధ్యలో టైర్లు పంచరవుతున్నాయి. అప్పుడు మాత్రం ఇబ్బందవుతున్నది'' అని, వారు కలెక్టర్‌తో చెప్పారు. ఆయన స్పందిస్తూ.. ''మీకు పంచర్ కిట్లు ఇప్పిస్తా''నని వారికి హామీ ఇచ్చారు. తమకు తాగునీటి ఉందని, మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయని, వంట షెడ్డు లేదని ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు చెప్పారు. ఈ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'దిశా' సర్వసభ్య సమావేశం: కలెక్టర్

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 23: దిశా కమిటీ సర్వసభ్య సమావేశాన్ని గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఐడీవోసీలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, దిశ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొననున్నట్లు చెప్పారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల పూర్తి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఆదేశించారు.

కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా సరిత

జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం ఇస్తున్న అదనపు జిల్లా జడ్జి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 23: తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా సరిత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఆమె.. బదిలీపై కొత్తగూడెం చేరుకున్నారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్‌కుమార్, రామిశెట్టి రమేశ్, నిమ్మల మల్లి కార్జున్‌లు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కిరణ్‌కుమార్

తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా కే.కిరణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జిగా మీరా ఖాసీం నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో హైదరాబాద్ సివిల్ కోర్టులో మొదటి అదనపు జడ్జిగా విధులు నిర్వహించిన ఆయన.. బదిలీపై కొత్తగూడెం వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పాటిల్ వసంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఇల్లెందు/ అశ్వారావుపేట/ బూర్గంపహాడ్/ పర్ణశాల/ భద్రాచలం, ఏప్రిల్ 23: ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పోరుబాట పట్టింది. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు వివిధ మండలాల్లో బుధవారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలంటూ ఇల్లెందు ప్రదర్శన నిర్వహించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటూ అశ్వారావుపేటలో ర్యాలీ చేసి తహసీల్దార్‌ఖు వినతి పత్రం ఇచ్చారు. బూర్గంపహాడ్‌లో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం కాశీనగరంలో పంచాయతీ సమస్యలపై ఇంటింటి సర్వే చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలంటూ భద్రాచలంలో సమావేశం నిర్వహించారు. అర్హులందరికీ పథకాలు అందించాలంటూ మే 5న ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

సేంద్రియ సాగే శ్రేయస్కరం

ములకలపల్లి, ఏప్రిల్ 23: సేంద్రియ వ్యవసాయంపై మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో బుధవారం రైతులకు అవగాహన సమావేశాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు మనోహర్, రమేష్ నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గిస్తే నేల సారవంతంగా ఉంటుందన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

మణుగూరు టౌన్, ఏప్రిల్ 23: సింగరేణి మణుగూరు ఏరియాలో కారుణ్య నియామక పత్రాలను జీఎం దుర్గం రాంచందర్ బుధవారం తన కార్యాలయంలో అందజేశారు. అధికారులు శ్యాంసుందర్, రమేష్, రాంగోపాల్, కృష్ణంరాజు, శ్రీనివాస్, రామేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ స్టేట్ సెకండ్ ర్యాంకర్‌కు సన్మానం

పినపాక, ఏప్రిల్ 23: మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన బండారు నిఖిల్ కేదారీశ్వర్.. ఇంటర్(ఎంపీసీ)లో 1000 మార్కులకుగాను 995 సాధించి రాష్ట్రస్థాయిలోనే రెండో ర్యాంక్ సాధించాడు. ఈయనను బుధవారం సీతంపేట పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సునీల్ శర్మ, ఎంపీవో వెంకటేశ్వరరావు, గ్రామస్తులు సన్మానించారు.

పాఠశాలకు బీరువా అందజేత

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 23: మండలంలోని ముత్తారపు కట్ట ఎంపీపీఎస్‌లో బుధవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. కిన్నెర మల్లేష్-యశోద దంపతులు బీరువా అందించారు. ర్యాకులను మరికొందరు సమకూర్చారు.

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 23: మండలంలోని ఎర్రగుంట ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు వీరమనేని పూర్ణచందర్‌రావు, బోయినపల్లి కవిత బుధవారం గ్యాస్ స్టౌవ్, రెండు సిలిండర్లు అందజేశారు. నూతన దుస్తులను కొత్తగూడెం వస్త్ర దుకాణం యజమాని సంపత్, నోట్ పుస్తకాలను ఎంఈవో ఆనంద్‌కుమార్ పంపిణీ చేశారు.

యువకుడిపై కేసు

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: యువతిని వేధిస్తున్న యువకుడిపై బుధవారం కేసు నమోదైంది. పట్టణానికి చెందిన గాడిచర్ల ఏసుబాబు, ఓ యువతిని ప్రేమ పేరుతో కొద్ది నెలలుగా వేధిస్తున్నాడు. తనను పెళ్ళి చేసుకోకపోతే అంతు చూస్తానని బెదిరిస్తున్నాడు. ఆ యువతి ఫిర్యాదుతో ఏసుబాబుపై కేసు నమోదైంది. ఎస్సై యయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఏప్రిల్ 23: రోడ్డు ప్రమాదాల నివారణకు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలింపునకు చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ సూచించారు. ప్రమాదాల నివారణ, పుట్‌పాత్‌ల ఆక్రమణ తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ సుజాతతోపాటు పోలీసు అధికారులతో కొత్తగూడెంలోని తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రజాసౌకర్యాలకు ఆటంకం కలిగించే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. పుట్ ఆక్రమదారులను గుర్తించి వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. ఈదురుగాలులు, వర్షాల సమయంలో రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, హోర్డింగులను తొలగించాలని సూచించారు. అనుమతుల్లేకుండా వాటిని ఏర్పాటుచేసిన వారిపైనా, వాటిని రూపొందించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'ఫ్లెక్సీలు, హోర్డింగులకు అనుమతి ఉండాల్సిందే'

భద్రాచలం, ఏప్రిల్ 23: భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో ఫ్లెక్సీలు, హోర్డింగుల ఏర్పాటుకు సంబంధిత పంచాయతీ అధికారి నుంచి తప్పనిసరిగా అనుమతి ఉండాల్సిందేనని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసిన వారిపై, వాటిని ముద్రించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాలు, ఈదురుగాలులకు ఫ్లెక్సీలు, హోర్డింగులు రోడ్డుపై తెగిపడినప్పుడు/విరిగిపడినప్పుడు ప్రమాదాలు జరుగుతాయన్నారు. అందుకే వీటి ఏర్పాటు అనుమతి అవసరమని అన్నారు. అనుమతించిన స్థలాల్లో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. పుట్టిన రోజులు తదితర కార్యక్రమాలకు సంబంధించిన బ్యానర్ల ఏర్పాటుకు కూడా అనుమతి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

మెరిట్ స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 23: సింగరేణి మెరిట్ స్కాలర్‌షిప్ కోసం ఏరియా ఉద్యోగుల పిల్లల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీఎం కృష్ణయ్య తెలిపారు. నీట్, ఎప్‌సెట్, ఎన్ఐటీ, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్, బిట్‌సాట్ ద్వారాఅడ్మిషన్ పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఎంసెట్‌లో 2000, నీట్‌లో 8000 లోపు ర్యాంక్ వచ్చి ఉండాలని తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ఆస్పత్రిలో బుధవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని గుమ్మడవల్లి గ్రామస్తుడు మేకల నరేష్(35)కు పన్నెండేళ్ళ క్రితం శిరీషతో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతాపం. నరేష్ భార్య శిరీష, మండలంలోని అనంతారం గ్రామస్తుడు ప్రసాద్‌తో కొన్ని రోజులుగా ఫోన్‌లో మాట్లాడుతుండడాన్ని నరేష్ గమనించాడు. ఈ నెల 11న మల్లాయిగూడెంలోని మోహన్ రావు పామాయిల్ తోటలో కూలీ పనికి వెళ్లిన నరేష్, అక్కడి నుంచే ప్రసాద్‌కు ఫోన్ చేశాడు. తన భార్యతో ఎందుకు మాట్లాడుతున్నావంటూ దుర్భాషలాడాడు. కొద్దిసేపటి తర్వాత.. అక్కడకు (పామాయిల్ తోటకు) ప్రసాద్, ఆయన స్నేహితులు సాయి, వెంకన్న వచ్చారు. ముగ్గురూ కలిసి నరేష్‌పై దాడికి దిగారు. దీనిని అవమానంగా భావించిన నరేష్, తన ఇంటికి తిరిగి వెళ్తూ మార్గమధ్యలో గుమ్మడవల్లి గ్రామ శివారులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడి స్థానికులు ఇచ్చిన సమాచారంతో ప్రసాద్ కుటుంబ సభ్యులు వచ్చి, ఆయనను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి వరంగల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ బుధవారం మృతి చెందాడు. ఇతడి తల్లి కన్నమ్మ ఫిర్యాదుతో దాడికి దిగిన ప్రసాద్, సాయి, వెంకన్నలపై కేసు నమోదైంది. ఎస్సై యయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

కొత్తగూడెంలో కళ్లు మూసుకొని స్థలాల లబ్ధిదారుల నిరసన

కళ్లు మూసుకొని నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 23:పాత కొత్తగూడెంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటి స్థలాలను మంజూరు చేసిన సుమారు 807 మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల సాయం మంజూరు చేయాలని 'సేవ్ కొత్తగూడెం – సేవ్ మున్సిపాలిటీ' కన్వీనర్ జలాల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థలాల లబ్ధిదారులతో కలిసి స్థానిక ఇందిరాగాంధీ విగ్రహం వద్ద బుధవారం కళ్లు మూసుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరచేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. లబ్ధిదారులు నర్సయ్య, రామయ్య, సరోజ, నిరోషా, రాజా, హైమద్, సికిందర్, ఖాదర్, బన్సీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'పోషణ్ పక్వాడా'

చుంచుపల్లి, ఏప్రిల్ 23: చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్, వెంకటేశ్వర కాలనీ, వికలాంగుల కాలనీ, రామాంజనేయ కాలనీ, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ నీతా మంగమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం టీచర్లు తయారు చేసిన బొమ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి.

అక్రమ నిర్మాణం కూల్చివేత

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23: మండలంలోని హమాలీకాలనీ సమీపంలోని సింగరేణి పంపు బావి వద్ద ఉన్న సింగరేణి రహదారిని ఆక్రమించి ఓ వ్యక్తి అక్రమ నిర్మాణాన్ని చేపట్టాడు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి ఏరియా జీఎం శాలింరాజు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్యా నాయక్‌లు అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఎవరైనా సింగరేణి భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు న మోదు చేస్తామని స్పష్టంచేశారు

అనుమతుల్లేని ఫ్లెక్సీలు, బోర్డుల తొలగింపు

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 23: మ